క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షనిస్ట్ పాత్ర కీలకం

మహబూబ్‌నగర్ క్రైం: వివిధ సమస్యలపై పోలీ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని మర్యాదగా పలకరించడం.. వారి సమస్యను వినడం చేయాలని వర్టికల్ డీఎస్పీ సుదర్శన్ అన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో రిసెప్ష నిస్ట్ వర్టికల్‌గా పనిచేసే మహిళా కానిస్టేబుళ్లకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షనిస్ట్ సిబ్బంది పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రికార్డు చేసి.. అధికారికి లేదా సదరు విభాగా నికి పంపించాలన్నారు. ప్రజలు అడిగే సాధా రణ సమాచారాన్ని స్పష్టంగా, సమగ్రంగా అం దించాలని సూచించారు. సీసీటీఎన్‌ఎస్‌లో సరైన సమయానికి అప్‌డేట్ చేయడం, ఫిర్యా దుల నమోదు, సందర్శకుల రిజిస్టర్ క్రమంగా నమోదు చేయాలన్నారు. అనంతరం పిటిషన్ మేనేజ్‌మెంట్, పెండింగ్ పిటిషన్స్ క్లోజ్ చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.

నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

దేవరకద్ర: మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డె న్‌లో శుక్రవారం భూ భారతి చట్టంపై అవగా హన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ దీపిక తెలిపారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. సదస్సుకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయితో పాటు అడిషనల్ కలెక్టర్లు హాజరవు తారని పేర్కొన్నారు.

ఫెడరేషన్ కప్ కబడ్డీ టోర్నీ రెఫరీగా శ్రీనివాసులు



మహబూబ్‌నగర్ క్రీడలు: మహారాష్ట్ర అమరావతిలో వచ్చేనెల 2 నుంచి 4వ తేదీ వరకు జరిగే ఫెడరేషన్ కప్ పురుషుల కబడ్డీ టోర్నీకి జిల్లాకు చెం దిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఆర్.శ్రీనివాసులు రెఫరీగా ఎంపి కయ్యారు. ఆయన పలు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు రెఫరీగా, టెక్నికల్ ఆఫీషియల్స్‌గా పనిచేశారు. కబడ్డీ పోటీలకు రెఫరీగా శ్రీనివా సులు ఎంపిక కావడంపై జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ అభినంద నలు తెలిపారు.

రేపు బీఆర్‌ఎస్ జెండా పండుగ

నవాబుపేట: బీఆర్‌ఎస్ రజతోత్సవాన్ని పుర స్కరించుకొని ఈ నెల 26న అన్ని గ్రామాల్లో పార్టీ జెండా పండుగ నిర్వహించాలని మండల అధ్యక్షుడు నర్సింహులు సూచించారు. గురు వారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మం త్రి లక్ష్మారెడ్డి సూచన మేరకు అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగురవేసి.. బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని తెలిఆపరు. అనం తరం 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ జెడ్పీ టీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, ప్రతాప్, తాహెర్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిడ్జిల్: మండల కేంద్రంలోని 133 కేవీ సబ్‌స్టే షన్‌లో మరమ్మతు పనుల కారణంగా శుక్రవా రం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ నరేందర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. మిడ్జిల్, వెలుగొమ్ముల, కొత్తపల్లి, వేము ల, దోనూర్, ఊర్కొండ, జగబోయిన్‌పల్లి 33 కేవీ సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని.. వినియోగదారులు గమనించాలని కోరారు.

'పరమాత్మ అనుగ్రహం పొందాలి'



జడ్చర్ల: ప్రతి ఒక్కరూ పరమాత్మ అనుగ్రహాన్ని పొందేందుకు ప్రయత్నించాలని శ్రీవిద్యాశం కర భారతి మహాస్వామి భక్తులకు సందేశమి చ్చారు. స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచ నాలు వివరించారు. ప్రపంచంలో జరుగు తున్న ప్రకృతి వైపరీత్యాలకు, అలజడులతో మానవజాతి అశాంతికి గురై భావోద్వేగాలు, అభద్రత భావాలకు లోనవుతున్నారని అన్నారు. మానవులు పొందే కష్టసుఖాలు శాశ్వతం కాదని.. సుఖదుఃఖాల కలయికే జీవి తమన్నారు. విద్యతో పాటు ఆత్మజ్ఞానాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో సం గీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకు మార్, మహేశ్వర్, పాండయ్య, విఠలయ్య, రాంరెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

ఉగ్రదాడిపై ఆగ్రహజ్వాల

- కొవ్వొత్తులతో ర్యాలీ.. మృతులకు నివాళి
- ఉగ్రవాదుల దిష్టిబొమ్మల దహనం



జడ్చర్ల పట్టణంలో..



జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న న్యాయవాదులు

పాలమూరు/మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్/మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ/స్టేషన్ మహబూబ్‌నగ ర్/జడ్చర్ల/నవాబుపేట: జమ్మూ కశ్మీర్‌లోని పహ ల్గాంలో పర్యాటకులపై ఉగ్ర ముష్కరులు జరిపిన దాడిపై సర్వత్రా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఉగ్రదాడిని నిరసిస్తూ గురు వారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. అక్కడి నుంచి తెలంగాణ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టి.. ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. న్యాయవాదుల నిర సనకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మద్దతు తెలి పారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, ఎన్పీ వెంకటేశ్, వెంక టయ్య, శ్రీధర్‌రావు, నాగోజీ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

■ ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని.. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ పాలమూరు యూ నివర్సిటీలో ఫార్మసీ కళాశాల నుంచి ప్రధాన ముఖ ద్వారం వరకు కొవ్వొత్తులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిపాలన భవనంలో మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజి స్ట్రార్ పూస రమేష్‌బాబు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.మధుసూదన్‌రెడ్డి, డా.కరుణాకర్‌రెడ్డి, డా.రవి కాంత్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య పాల్గొన్నారు.

■ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాము, రాజేశ్, శ్రీనివాస్, శేఖర్, భాను, ఆంజనే యులు, బాలరాజు, భద్రు పాల్గొన్నారు.

■ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొతులతో ర్యాలీ నిర్వహించి మృ తులకు నివాళులర్పించారు.

■ జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉగ్ర వాదుల దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని మార ణకాండకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జడ్చర్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టా రు. నేతాజీ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వ హించారు. కావేరమ్మపేటలో క్రిష్టియన్ మైనార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మృతులకు నివాళుల ర్పించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, పట్టణ అధ్యక్షుడు నరేశ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, మండల అధ్య క్షుడు రమేశ్, బాలవర్ధన్‌గౌడ్ ,శ్రీనివాస్‌గౌడ్, సాహి తి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

■ నవాబుపేట మండలం కూచూర్‌లో కొవ్వొత్తు లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచ్ రవి, మాజీ ఎంపీటీసీ బోజయ్య, నాగిరెడ్డి, సురేశ్, బషీర్, నర్సింహులు, ఆంజనేయులు, యాదయ్య, రాజు, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

■ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరే షన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సిరాజ్‌ఖాద్రీ, వెం కటేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు. అదే విధంగా మాజీ సైనికులు, ఐఎంఏ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. ఐఎంఏ అధ్యక్షుడు డా.రామ్మోహన్, డా.జీవన్ పాల్గొన్నారు.





పాలమూరు యూనివర్సిటీలో..



జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో..



నవాబుపేట మండలం కూచూర్‌లో..

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

కోయిల్‌కొండ: ప్రభుత్వం నూతనంగా రూపొందిం చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. కోయిల్‌కొండ రైతువేదిక సమీపం లో గురువారం భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి హాజరయ్యారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం తో సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసిన భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారా నికి వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఆధార్ కార్డులాగే ప్రతి భూ కమతానికి భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు చెప్పారు. భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే హద్దులను నిర్ణయించి.. సంబంధిత మ్యాప్‌తో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకం అందిం చనున్నట్లు తెలిపారు.

■ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ.. రైతుం దరికీ ఉపయోగపడేలా సీఎం రేవంత్‌రెడ్డి అందరి ఆమోదంతో భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఈ చట్టంపై రైతులంద రికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ధరణి కారణంగా అనేక భూ సమస్య లతో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిర గాల్సి వచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్ ద్వారా సమస్య పరిష్కారం కాకుంటే ఆర్డీఓకు, అక్కడి నుంచి కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవ చ్చన్నారు. అక్కడ కూడా సమస్య పరిష్కారం కాకుంటే ల్యాండ్ ట్రిబ్యునల్‌కు అప్పీల్‌కు వెళ్లవచ్చ న్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీఓ నవీన్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి, చిత్రంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ఆర్మీ క్యాంటీన్‌లో వసతులు కల్పిస్తాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని బండమీదపల్లిలో ఉన్న ఆర్మీ క్యాంటీన్‌లో అవ సరమైన అన్ని వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్మీ క్యాంటీన్‌ను ఎమ్మెల్యే సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. క్యాంటీన్ నిర్వహణకు స్థలం సరి పోవడం లేదని, పార్కింగ్ సమస్య కూడా ఉందని, స్టోరేజీ కోసం ఇబ్బందులు పడుతున్నామని నిర్వా హకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎన్‌సీసీ కార్యాలయం వద్ద ఖాళీగా ఉన్న ఆగ్రో సర్వీస్ సెం టర్‌ను తమకు కేటాయించాలని విజ్ఞప్తి చేయగా.. ఎమ్మెల్యే వారితో కలిసి ఆగ్రో సర్వీస్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం 8వ తెలంగాణ బెటా లియన్ ఎన్‌సీసీ కార్యాలయాన్ని ఆయన సందర్శిం చి కమాండెంట్ ఆఫీసర్ ఎస్‌కే సింగ్‌తో సమస్య లను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మనోహర్, ఎంఆర్‌కే రెడ్డి, వేణుగోపాల్ ఉన్నారు.

భూ భారతి చట్టం రైతులకు వరం..

హన్వాడ: భూ బారతి చట్టం రైతులకు వరంలాం టిదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సద స్సుకు ఎమ్మెల్యే, కలెక్టర్ విజయేందిర హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని వివరించారు. ప్రస్తుతం మండలానికి 1,225 ఇం దిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని.. అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అనం తరం ఇబ్రహీంబాద్‌కు చెందిన నలుగురు లబ్ధిదారు లకు గ్రామైక్య సంఘం ద్వారా రూ. 50వేల చొప్పు న చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అద నపు కలెక్టర్ మోహన్‌రావు, ఏఎంసీ చైర్మన్ బెక్కరి అనిత, డీఆర్డీఓ నర్సింహులు, ఆర్డీఓ నవీన్, తహసీ ల్దార్ కిష్యానాయక్, ఎంపీడీఓ యశోద, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, నవనీత తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీ క్యాంటీన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కష్టపడి చదివితే విజయం తథ్యం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: విద్యార్థులు కష్టపడి చదివితే విజయం ఖాయమని డీఈఓ ప్రవీ ణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో డ్రీమ్ ఫోర్స్ ఫౌం డేషన్ ఏపీజే అబ్దుల్ కలాం జిల్లా విద్యాశాఖ సం యుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబి రంలో ఆయన మాట్లాడారు. పేదరికంలో పుట్టిన అబ్దుల్ కలాం తాను కన్న కలలను నిజం చేసుకుం టూ జీవితంలో విజేతగా నిలిచారన్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. 12 రోజుల పాటు సాగే ఈ శిక్షణ శిబి రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సైన్స్ విద్యార్థులలోని ఆలోచనలకు పదును పెడుతుందని, నూతన ఆవిష్కరణల దిశగా నూతనోత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. కార్యక్ర మంలో డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.ఎ న్.శ్రీధర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ల్యాబ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం వద్దు

భూత్పూర్: రైతుల సేకరించిన వరిధాన్యం తరలింపులో నిర్లక్ష్యం వహించవద్దని.. ట్యాగ్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యం పంపిం చాలని డీఏఓ వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని పోతులమడుగులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం శుద్ధిచేసే యం త్రాన్ని, రికార్డులను తనిఖీ చేశారు. డీఏఓ వెం ట ఏఓ మురళీధర్, ఏఈఓ తస్లీమ్ ఉన్నారు.

చేనేత హస్తకళా ప్రదర్శనకు స్పందన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రం లోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ నెల 9న ప్రారంభమైన చేనేత హస్తకళా ప్రదర్శనకు మంచి స్పందన లభిస్తోంది. చేనేత కళాకారు లతో అద్భుత అల్లికలతో తయారైన సిల్క్, కాటన్ వస్త్రాలు అందరినీ ఆకట్టుకుంటున్నా యి. ముఖ్యంగా ధర్మవరం, వెంకటగిరి, మం గళగిరి, కలంకారి, ఉపాడకు చెందిన చీరలతో పాటు కుర్తీస్, ఇతర డ్రెస్ మెటీరియల్స్ లభ్య మవుతుండటంతో ప్రజలు వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

నవాబుపేట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీఓ జయరాం నాయక్ అన్నారు. గురువారం మండలంలోని దేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకా రం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం నవాబుపేట, పోమాల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఎంపీడీఓ వెంట మండల అధికారులు భద్రునాయక్, ఏపీఓ జ్యోతి, వెంకటేశ్ గౌడ్, రాజు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు సురక్షితం

నవాబుపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు సుర క్షితంగా జరుగుతున్నాయని జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ నాయక్ అన్నారు. నవాబుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం నలుగురు గర్భిణులకు కాన్పులు చేశారు. వీరిలో ఒకరికి సాధారణ ప్రసవంలో కవలలు జన్మించారు. సమా చారం అందుకున్న జిల్లా ప్రోగ్రాం అధికారి పీహెచ్‌సీని సందర్శించి తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థి తిని తెలుసుకున్నారు. వారు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని.. అవసరమైన మందులు అందించి డిశ్చా ర్జి చేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం పలు రికార్డులతో పాటు వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులకు అం దిస్తున్న ఆరోగ్య సేవలపై పూర్తి అవగాహన కల్పిం చాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణులు, చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వందశాతం వేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ, సుభాష్ చంద్రబోస్, రాఘవేందర్, శరభలింగం, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో జన్మించిన కవలలను పరీక్షిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్‌నాయక్

మామిడి తోటల్లో పండు ఈగను నివారించాలి

రాజాపూర్: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మామిడి తోటలకు చీడపీడలు సోకే ప్రమాదం ఉం దని.. రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానశాఖ క్లస్టర్ అధికారి మహేందర్ సూచిం చారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటలను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచలు చేశారు. వర్షాల కారణంగా పండు ఈగ ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. దీన్ని నివారించేందుకు సోలార్ లైట్‌ట్రాప్ మందు పిచికా రీ చేయాలన్నారు. మామిడి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో 30శాతం రాయితీపై సోలార్ లైట్‌ట్రాప్ అందుబాటులో ఉందని తెలిపారు. దీన్ని ధర రూ.1,450 కాగా.. సబ్సిడీ పోను రైతులు రూ.1,015 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. పూర్తి సమాచారం కోసం హార్టికల్చర్ హెచ్‌ఓ 89777 14439 నంబర్‌ను సంప్రదించాలని తెలిపా రు. అంతేకాకుండా 2025–26 ఆర్థిక సంవత్సరం ఆయిల్‌పాం సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు డ్రిప్, మొక్కలను అందించనున్నట్లు తెలిపారు.



పెద్దరేవల్లిలో మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

భక్తిశ్రద్ధలతో దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన

అడ్డాకుల: మూసాపేట మండలం తాళ్లగడ్డ గ్రామం లో గురువారం గ్రామ దేవత వార్షికోత్సవం, సీతా రాముల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవత వార్షిక పూజలు, సీతారాముల విగ్ర హాల ప్రతిష్ఠాపన మహోత్సవంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విం డో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జి.ఇంద్రయ్యసాగర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, నాయకులు శ్రీనివాసులు, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

అంగన్‌వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): అంగన్‌వాడీ టీచ ర్లు, ఆయాలకు వచ్చేనెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేయగా.. సాను కూలంగా హామీ ఇచ్చారన్నారు. అయితే మే నెల సమీపిస్తున్నప్పటికీ అందుకు సంబంధించిన జీఓ జారీ చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే జీఓ జారీ చేయా లని డిమాండ్ చేశారు. అదే విధంగా నూతన విద్యా విధానాన్ని అంగన్‌వాడీలో ప్రవేశపెట్టవద్దని, ఎం ఈపీని రద్దు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు నిర్వరిస్తున్న టీచర్లకు ఇన్‌చార్జి అలవె న్సులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యూ టీ, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, కనీస వేతన చట్టం ప్రకారం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. అనంతరం ఆయా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు అందజేశారు. కా ర్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవి త, కార్యదర్శి సరోజ, గొసియా, సుగుణ, సువర్ణ, గొస్య, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం

స్టేషన్ మహబూబ్‌నగర్: అల్లాహ్ పేరిట ముస్లిం పూర్వీకులు ఇచ్చిన భూములను లాక్కునే కుట్రలో భాగంగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టం తీసుకువచ్చిందని బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిం చిన రౌండ్ టేబుల్ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, మోసీన్ ఖాన్, అన్వర్‌పాషా, తఖీ హుస్సేన్, హాఫిజ్ ఇద్రీస్ మాట్లాడారు. ముస్లింల ఆస్తులపై కేంద్రం కన్నుప డిందని.. రాబోయే రోజుల్లో క్రిస్టియన్, సిక్కులు, జైన్‌లు, బౌద్ధుల ఆస్తులను సైతం లాక్కునే అవకా శాలు ఉన్నాయన్నారు. దేశంలోని లౌకికవాదులం తా ఈ చట్టానికి వ్యతిరేకంగా కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు పిలుపు మేరకు ఈ నెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వ హించే బహిరంగసభకు బీఆర్‌ఎస్ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మోహసిన్, మహ్మద్ ఎక్బాల్, సుల్తాన్, రహీం, హారున్, మేరాజ్, జావిద్ ఉన్నారు.

■ రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతి పాలన తీసుకురావడంలో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లును దేశ ప్రజలపై రుద్దారని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహిం చిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభలో ఉమ్మడి జిల్లాలోని సంఘం బాధ్యులు, లౌకికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వహీద్‌షా, సిరాజ్‌ఖాన్, నిజాముద్దీన్, షేక్ ఫరీద్, షేక్ హబీబ్ ఉన్నారు.



మాట్లాడుతున్న అబ్దుల్ రహెమాన్

ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగమే..

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టం చేశారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని సీఐ టీయూ కార్యాలయంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ నిర్వహించగా.. ముస్లిం, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర నాయకుడు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం చేయడం దుర్మార్గ మైన చర్య అన్నారు. రెండేళ్ల క్రితం ట్రిబుల్ తలాక్ తీసుకువచ్చి ముస్లిం సంప్రదాయాలను విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రామచందర్, రిటైర్డ్ లెక్చరర్ గులాం గౌస్, ఆవాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఖయ్యూం, సలీం, కేవీపీఎస్ నాయకులు ఆదివిష్ణు, ఖదీర్, మహీన్ ఖాన్ ఉన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జడ్చర్ల: మండలంలోని గంగాపూర్‌లో గురువారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓఎంఐఎఫ్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నాలుగు నెలలపాటు కుట్టు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకునే వారికి సర్టిఫికెట్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.